క్లుప్తంగా

దొంగతనాలపై అప్రమత్తం



అవగాహన కల్పిస్తున్న కంచిలి పోలీసులు

కంచిలి: ఇతర రాష్ట్రాలకు చెందిన దొంగల ముఠాలు కంచిలి పరిసర గ్రామాల్లో తిరుగుతున్నట్లు సమాచారం అందిన నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కంచిలి పోలీసులు ఆదివారం అవగాహన కల్పించారు. గ్రామాల్లోకి వెళ్లి ఆటో ద్వారా ప్రచారం చేపట్టి ప్రజలను అప్రమత్తం చేశారు. ఆరుబయట, డాబాలపై నిద్రించవద్దని హితవుపలికారు. అనుమానితులు సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందజేయాలన్నారు.

పీఆర్సీ ప్రకటించాలి

పలాస: పీఆర్సీ ప్రకటించి ఐఆర్ విడుదల చేయాలని వైఎస్సార్ సీపీ ఎంప్లాయిస్ అండ్ రిటైర్డ్ ఎంప్లాయిస్ విభాగం అధ్యక్షుడు కంచరాన చిన్నబాబు ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల ఆర్థిక పరమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ బదిలీలను మాన్యువల్ పద్ధతిలో జరగాలని, సచివాలయం ఉద్యోగులపై పని ఒత్తిడి తగ్గించాలని కోరారు.

ఆకట్టుకున్న ఘంటసాల గానలహరి



పాటలు ఆలపిస్తున్న గాయకులు

కాశీబుగ్గ: కాశీబుగ్గ జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణలో ఆదివారం నిర్వహించిన ఘంటసాల గాన లహరి, అవధాన కార్యక్రమం ఆకట్టుకుంది. ఘంటసాల ఆరాధనోత్సవాలలో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో విశాఖకు చెందిన కళాకారులు రామ్మూర్తి, నందగోపాల్, శివప్రసాద్, మూర్తి, మురళీకృష్ణ, రాధా, సత్యవాణి, కుమారి, తేజలక్ష్మిలు హాజరై అలనాటి ఘంటసాల పాటలను ఆలపించారు. అనంతరం డాక్టర్ ఎస్.రహమతుల్లా ఆధ్వర్యంలో అవధానం నిర్వహించారు. కార్యక్రమంలో పలాస ఎమ్మెల్యే గౌతు శిరీషా, కాశీబుగ్గ డీఎస్పీ వెంకటఅప్పారావు తదితరులు పాల్గొన్నారు.

నింభాషిణి అమ్మవారి ఆలయ పునఃప్రతిష్టాపన



పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్సీ నర్తు రామారావు

కంచిలి: మండలంలోని జె.నారాయణపురంలో నింభాషిణి అమ్మవారి ఆలయ పునఃప్రతిష్టాపన ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి ప్రత్యేక పూజలు, హోమాలు, అన్న ప్రసాద కార్యక్రమాలు జరిగాయి. స్థానిక సంస్థల ఎమ్మెల్సీ నర్తు రామారావు పూజా కార్యక్రమాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆయనతో పాటు పార్టీ నాయకులు ఇప్పిలి కృష్ణారావు, బతకల మోహనరావు పాల్గొన్నారు.


రక్తదాన శిబిరానికి స్పందన



రక్తదాన శిబిరంలో రోటరీ క్లబ్ సభ్యులు

ఇచ్ఛాపురం టౌన్ : స్థానిక రోటరీ క్లబ్ భవనంలో ఆదివారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. రోటరీక్లబ్ ప్రతినిధులతో పాటు స్థానిక యువకులు 25 మంది రక్తదానం చేశారు. ఉద్దానం రక్త సేకరణ కేంద్రం సిబ్బంది రక్తాన్ని సేకరించి అత్యవసర సమయాల్లో రోగులకు ఉపయోగించేందుకు నిల్వ చేశారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షుడు ఎం.రాజకుమార్, సెక్రటరి పి.దినేష్, ప్రాజెక్ట్ చైర్మన్ డీఆర్ దేవదాస్, పి.తులసీదాస్, డి.కృష్ణమూర్తి, శ్యాంకుమార్, నవీన్, గోపాల్, కిరణ్, పృథ్వీ పాల్గొన్నారు.

శాస్త్రీయ దృక్పథం అలవరుచుకోవాలి



సదస్సులో మాట్లాడుతున్న ఎంవీఎస్ శర్మ

మందస: విద్యార్థులు శాస్త్రీయ దృక్పథం అలవరుచుకోవాలని మాజీ ఎమ్మెల్సీ ఎంవీఎస్ శర్మ అన్నారు. మందస మండలం హరిపురంలో ప్రజా విజ్ఞాన వేదిక నాయకులు మార్పు జగన్మోహనరావు ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. ప్రజా విజ్ఞాన వేదిక నాయకులు మట్ట ఖగేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి గంటి గిరిధర్, ఉపాధ్యాయులు, అధ్యాపకులు హాజరై ప్రసంగించారు. ప్రతి ఒక్కరూ ప్రశ్నించే తత్వాన్ని కలిగి ఉండాలన్నారు. అనంతరం వ్యాస రచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.

టమాటా రైతుకు నిరాశ!

- పెరుగుతున్న పెట్టుబడులు
- కలసిరాని దిగుబడులు
- దెబ్బతీస్తున్న వాతావరణ మార్పులు

సోంపేట:

వాతావరణంలో చోటుచేసుకుంటున్న మార్పులు వివిధ పంటలపై ప్రభావం చూపుతున్నాయి. ప్రధానంగా టమాటా పంటపై ఎక్కువ ప్రభావం చూపడంతో రైతులు నష్టపోతున్నారు. సోంపేట మండలంలోని బెంకిలి, జింకిభద్ర, బారువ, పలాసపుం, లక్కవరం, కంచిలి మండలంలోని కంచిలి, కుత్తుమ, మండపల్లి తదితర గ్రామాల్లో సుమారు వెయ్యి ఎకరాల్లో టమాటా పంటను సాగు చేస్తున్నారు. ఈ రబీలో పంటను సాగు చేస్తున్న రైతులకు నిరాశ ఎదురయ్యింది. ఎన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నా వాతవరణంలో మార్పులు, తెగుళ్లు, చీడపీడలు పంటను దెబ్బతీస్తున్నాయి. ఉద్యానశాఖాధికారులు, శాస్త్రవేత్తలు సూచించిన మందులను పిచికారి చేస్తున్నా ప్రయోజనం చేకూరడం లేదని వాపోతున్నారు. గత ఖరీఫ్‌లో వరి పంట, రబీలో టమాటా పంటలు నష్టాలే మిగిల్చాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దిగుబడులు ఉంటే ధర ఉండదని, ధర ఉంటే దిగుబడుల్లేవంటున్నారు.



బెంకిలి గ్రామంలో సాగులో ఉన్న టమాటా




పాడైపోయిన టమాటా పంటను చూపిస్తున్న రైతు

పెరిగిన పెట్టుబడులు

టమాటా సాగుకు ఎకరానికి సుమారు రూ. 50 వేల వరకు పెట్టుబడి అవుతుందని రైతులు చెబుతున్నారు. విత్తనాలు, మొక్కలు నాటేందుకే రూ. పది వేల వరకూ అవుతుంది. దీనికి తోడు సేంద్రియ ఎరువులు, దుక్కులు, రసాయన ఎరువులు, కూలీల ఖర్చులతో కలిపి రూ. 50 వేలు అవసరం. ప్రస్తుతం పంటను చీడపీడలు ఆశించడంతో ఎన్ని మందులు వాడుతున్నా ఫలితం లేదని రైతులు చెబుతున్నారు.

దిగుబడులపై తగ్గుతున్న ఆశలు

గత ఏడాది రబీ సీజన్‌లో ఎకరానికి సుమారు 20 టన్నుల దిగుబడి వచ్చిందని.. ప్రస్తుతం చీడపీడలు ఆశించడంతో రెండు టన్నుల దిగుబడి కూడా రావడం లేదని రైతులు చెబుతున్నారు. దీంతో పెట్టుబడులు కూడా రాలేదని వాపోతున్నారు. అరకొరగా వచ్చిన పంటకు దిగుబడి కూడా కలిసి రాలేదంటున్నారు.



తెగుళ్లు సోకిన పంట

రైతులను ఆదుకోవాలి



టమాటా పంట తెగుళ్లతో పూర్తిగా పాడైపోయింది. ప్రభుత్వం రైతులను ఆదుకోవాలి. నేను 15 సంవత్సరాలుగా టమాటా పంట సాగుచేస్తున్నాను. ఇటువంటి చీడపీడలు పంటను ఆశించడం ఎప్పుడూ చూడలేదు. రైతులకు ప్రభుత్వం పంటల బీమా వర్తింపజేయాలి.

–సాహుకారి దినేష్, రైతు, బెంకిలి

పెట్టుబడి సాయం అందజేయాలి



ప్రభుత్వం ఉద్యాన పంటలు సాగు చేసే రైతులను ప్రోత్సహించేందుకు పెట్టుబడి సాయం అందజేయాలి. పెట్టుబడి సాయం అందజేస్తేనే రైతులకు ప్రయోజనం చేకూరుతుంది. టమాటా పంట సాగు చేసిన రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఉద్యాన శాఖాధికారులు పరిశీలించి రైతులకు న్యాయం చేయాలి.

–సింహాచలం పాడి, రైతు, సోంపేట

పంటను పరిశీలిస్తాం



సోంపేట, కంచిలి మండలాల్లో సాగు చేస్తున్న టమాటా పంటను ఉద్యాన శాస్త్రవేత్తలతో కలిసి 20 రోజుల క్రితం పరిశీలించాం. చీడపీడల నివారణకు వినియోగించే మందులపై అవగాహన కల్పించాం. మరోసారి పంటను పరిశీలించి ఉన్నతాధికారులు, ప్రభుత్వం దృష్టికి సమస్యను తీసుకెళ్తాం.

–మాధవిలత, ఉద్యాన శాఖాధికారి, సోంపేట

సునీతకు సత్కారం



సునీతను సత్కరిస్తున్న లలిత కళారంజని సభ్యులు

కాశీబుగ్గ: భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా ఆంధ్ర అమెరికా అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రపంచ స్థాయి రంగవల్లుల పోటీల్లో పలాసకు చెందిన మల్ల సునీత విజేతగా నిలిచారు. ఈ సందర్భంగా ఆదివారం పలాసలో ఆమె నివాసంలో లలిత కళారంజని సభ్యులు సునీతను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో లలిత కళారంజని సంస్థ వ్యవస్థాపకులు బూర్లి కోటేశ్వరరావు, అధ్యక్షులు మల్లా కామేశ్వరరావు, కార్యదర్శి శివజ్యోతి, కోశాధికారి పెంట ఓంప్రకాష్, గౌరవాధ్యక్షులు కొత్తపల్లి చిన్నాచారి, సీనియర్ సభ్యులు పెంట రూపావతి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత



రమణకు ఆర్థిక సహాయం అందజేస్తున్న గ్రామస్తులు

సంతబొమ్మాళి: మండలంలోని మర్రిపాడు పంచాయతీ ప్రజలు రోడ్డు ప్రమాద బాధితుడికి ఆర్థిక సహాయం అందజేసి అండగా నిలిచారు. రణస్థలం మండలం రామచంద్రాపురం గ్రామానికి చెందిన ఎస్.వి.రమణ అనే యువకుడు 20 రోజుల కిందట ఎదురుగా వస్తున్న లారీని ద్విచక్ర వాహనంతో ఢీకొనడంతో తలకి తీవ్ర గాయాలయ్యాయి. ఈ నేపథ్యంలో వైద్య ఖర్చుల నిమిత్తం రమణకు రూ.80,600 నగదును మాజీ పీఏసీఎస్ అధ్యక్షుడు అట్టాడ రాంప్రసాద్ చేతుల మీదుగా ఆదివారం అందజేశారు. కార్యక్రమంలో స్థానిక యువకులు పాల్గొన్నారు.

డిగ్రీ ప్రవేశాలు ప్రారంభం

టెక్కలి: టెక్కలి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వివిధ కోర్సుల ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ టి.గోవిందమ్మ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ పూర్తి చేసిన అభ్యర్థులు సైన్స్, కామర్స్, ఆర్ట్స్ గ్రూపుల్లో ప్రవేశాల కోసం కళాశాలలో సంప్రదించాలని కోరారు.

నేడు అంబేడ్కర్ జయంతి వేడుకలు

టెక్కలి: వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో సోమవారం టెక్కలిలో డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ జయంతి వేడుకలు నిర్వహిస్తున్నట్లు పార్టీ ఎస్సీ సెల్ విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు కర్నిక జీవన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి పేరాడ తిలక్ ఆధ్వర్యంలో ఉదయం 8.30 గంటలకు పాతబస్టాండ్‌లోని అంబేడ్కర్ విగ్రహం వద్దకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ విభాగాల ప్రతినిధులు హాజరుకావాలని కోరారు. అదే విధంగా, టెక్కలి మండలం వలియాసాగరం గ్రామంలో సోమవారం ఉదయం 10 గంటలకు అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్నట్లు కమిటీ ప్రతినిధులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

విద్యార్థులకు మేధా సమ్మాన్ ప్రతిభా పరీక్ష

కవిటి: ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల్లో పోటీతత్వం పెంపొందించేందుకు ప్రతిభా పరీక్షలు దోహదపడతాయని ఎంఈఓ ధనంజయమఝి అన్నారు. కవిటి మండలం సహాలాలపుట్టుగ ఉన్నత పాఠశాలలో ఆదివారం ఆంధ్రప్రదేశ్ ఒడియా టీచర్స్ అసోసియేషన్ (అపోటా) ఆధ్వర్యంలో జిల్లా స్థాయి మేధా సమ్మాన్ ప్రతిభా పరీక్షలు నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా 550 మంది ఒడియా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కవిటి మండలానికి సంబంధించి వై.హరికృష్ణ, ఆర్.ధనుంజయ, జి.బాసంతి తొలి మూడు స్థానాల్లో నిలిచారు. కుసుంపురం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయిని నల్లా సుజాత ఆర్థిక సహాయంతో జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో ఒడియా లింగ్విస్టిక్ మైనార్టీ అధ్యక్షుడు సత్యనారాయణ పాఢీ, అపోటా మండల శాఖ అధ్యక్షులు కేశవ పురియా తదితరులు పాల్గొన్నారు.

కాశీబుగ్గ: ఆంధ్రప్రదేశ్ ఒడియా టీచర్స్ అసోసియేషన్ (అపోటా) ఆధ్వర్యంలో కాశీబుగ్గ ప్రాథమిక పాఠశాలలో పలాస, వజ్రపుకొత్తూరు మండలాల ఒడియా మీడియం విద్యార్థులకు మేధా సమ్మాన్ ప్రతిభా పరీక్ష నిర్వహించారు. 42 మంది హాజరు కాగా ఝాన్సీ కుమారి, జ్యోతి సాహూ, సంతోష్ పాణిగ్రాహి తొలిమూడు స్థానాలు సాధించారు. కార్యక్రమంలో చక్రపాణి, వల్లభ దొర, మండల అధ్యక్షులు నల్ల నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి నాగేశ్వరరావు పాత్ర, స్కూల్ కాంప్లెక్స్ సెక్రటరీ జనార్దనరావు, శ్రీరామగోవింద్, మాధవ పాత్రో తదితరులు పాల్గొన్నారు.

కంచిలి: ఆంధ్రప్రదేశ్ ఒడియా టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కంచిలిలో మండల స్థాయి మేధా సమ్మాన్ ప్రతిభా పరీక్ష నిర్వహించారు. రాణి నాయక్, రుద్ర మాధవన్, తరుణ్ బెహరా, ప్రియదర్శిని బెహరా, రోహన్ బెహరా తొలి ఐదు స్థానాల్లో నిలిచారు. ఎంఈఓలు ఎస్.శివరాం ప్రసాద్, కె.చిట్టిబాబు, అపోటా జిల్లా అధ్యక్షులు భాస్కరపాడి, మండల అధ్యక్షుడు దుర్గాప్రసాద్ పాడి తదితరులు పాల్గొన్నారు.



కవిటి: విజేతలకు బహుమతిలిస్తున్న అపోటా ప్రతినిధులు



కాశీబుగ్గ: విజేతలకు బహుమతులు అందిస్తున్న అపోటా ప్రతినిధులు

ఇచ్ఛాపురం: పట్టణంలోని మున్సిపల్ ఒడియా ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఆదివారం జిల్లా స్థాయి మేధాసమ్మాన్ టాలెంట్ టెస్ట్ నిర్వహిరారు. అరవింద్ బెహరా, సుప్రియ పండా, శృతిరాణి బెహరా తొలి మూడు స్థానాల్లో నిలిచారు. విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి–2 ఎస్.విశ్వనాథం, ప్రశాంత్ లిమ్మాయి, అభిరామ్ పాఢీ, అపోటా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బృందావన్ దోళాయి, రామాహరి పాఢీ, ఇచ్ఛాపురం మండలాధ్యక్షులు అశోక్‌కుమార్ జాదవ్, కార్యదర్శి డిల్లిశెట్టి, రఘునాథ్ గౌడో, ఒడియా ఉపాధ్యాయ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

సోంపేట: సోంపేట ఉన్నత పాఠశాల ఆవరణలో జిల్లా స్థాయి మేధా సమ్మాన్ ప్రతిభా పరీక్ష ఆదివారం నిర్వహించారు. జి.జ్ఞానేశ్వరి, రేష్మా ప్రధాన్, వెంకట్ బెహరా, ప్రవీణ్ బెహరా, దేబాసిస్ సవర తొలి ఐదు స్థానాల్లో నిలిచారు. కార్యక్రమంలో ఒడియా డీఐ డీపీ చౌదరి, విద్యాశాఖాధికారి ఎస్.జొరాడు, మండల శాఖ అధ్యక్షులు రాజేంద్ర పండా, కార్యదర్శి వైష్ణవ సాహు, ప్రతినిధులు పురిందర్ బిసాయి, గణపతి సాహు, తరుణ్ పాణి తదితరులు పాల్గొన్నారు.



కంచిలి: విజేతలతో ఒడియా ఉపాధ్యాయ సంఘ ప్రతినిధులు



ఇచ్ఛాపురం: ప్రశ్నపత్రాలను విడుదల చేస్తున్న ఒడియా ఉపాధ్యాయ సంఘం ప్రతినిధులు



సోంపేట: ప్రశంసాపత్రాలతో విద్యార్థులు, సంఘ ప్రతినిధులు

ముంచెత్తుతున్న మురుగు



పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డు లేబర్ కాలనీలో మురుగుకాలువలు నిండిపోయాయి. రోడ్డుపైకి మురుగునీరు ప్రవహిస్తుండటంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. వాడుక నీరంతా ఇళ్లలోకి వచ్చేస్తుండటంతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. కాలువల్లో వ్యర్థాలు పేరుకుపోవడంతో ఈ పరిస్థితి నెలకొందని స్థానికులు చెబుతున్నారు. 2వ వార్డులో ఐటీఐ కళాశాలను కలిపే లింకు రోడ్డులోని ఇదే పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పారిశుద్ధ్యం మెరుగుకు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ఈ విషయమై కమిషనర్ నడిపేన రామారావు వద్ద ప్రస్తావించగా.. పారిశుద్ధ్య కార్మికులను పంపించి సమస్య పరిష్కరిస్తామని చెప్పారు.

– కాశీబుగ్గ

మొక్కలు నాటారు..నీటిని మరిచారు..



వేలాది రూపాయల వ్యయంతో నాటిన మొక్కలకు లెక్కకు దొరకడం లేదని ఇటీవల ఇచ్ఛాపురం ఎంపీడీవో కార్యాలయం వద్ద నిర్వహించిన ప్రజావేదికలో జిల్లా ఉన్నతాధికారులు చెప్పిన మాటలను నిజం చేస్తున్నారు ఉపాధి సిబ్బంది. తేలుకుంచి గ్రామంలోని వడ్డిన చెరువు గట్టుపై ఫిబ్రవరి నెలలో ఉపాధి హామీ పథకం ద్వారా కొబ్బరి మొక్కలు నాటారు. అయితే వాటికి నీరు పోయడం మర్చిపోవడంతో రెండు నెలలకే ఎండిపోయి దిష్టి బొమ్మలుగా కనిపిస్తున్నాయి.

–ఇచ్ఛాపురం రూరల్

అ'పూర్వ' సమ్మేళనం



సోంపేట ఉన్నత పాఠశాలలో 2004–05 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు 20 ఏళ్ల తర్వాత ఆత్మీయంగా కలిశారు. ఒకరినొకరు పలకరించుకుని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆటపాటలతో సందడి చేశారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులు జోగారావు, హరికృష్ణ, చంద్రశేఖర్, రాజేశ్వరి, వెంకటేశ్వరరావులను సన్మానించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం జానకిరాం, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

– సోంపేట

భక్తిశ్రద్ధలతో మట్టల ఆదివారం ర్యాలీ



ఇచ్ఛాపురం రూరల్: ఈదుపురంలో క్రైస్తవుల ర్యాలీ



ఇచ్ఛాపురం: పట్టణంలో మట్టల ఆదివారం ర్యాలీ



టెక్కలి రూరల్: ర్యాలీ నిర్వహిస్తున్న క్రైస్తవులు

ఇచ్ఛాపురం రూరల్: మండలంలోని ఈదుపురం, డొంకూరు, మండపల్లి గ్రామాల్లో క్రైస్తవులు ఆదివారం మట్టల ఆదివారం ర్యాలీ నిర్వహించారు. గుడ్ ఫ్రైడే ముందు వచ్చే ఆదివారం పురస్కరించుకుని ఈత మట్టలతో ఊరేగింపుగా వెళ్లి క్రీస్తు గీతాలను ఆలపించారు. రెవరెండ్ బిమ్మో బెహరా ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అధిక సంఖ్యలో విశ్వాసులు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం: స్థానిక గొల్లవీధిలో ఆంధ్రా బాప్టిస్ట్ చర్చి నుంచి క్రైస్తవులు ర్యాలీ నిర్వహించారు. ప్రధాన కూడళ్లలో క్రీస్తు బోధనలు వివరించారు. కార్యక్రమంలో పాస్టర్ జాన్సన్, మతపెద్దలు ప్రత్తి విజయ్‌కుమార్, వజ్రపు వెంకటేష్, తాతాజీ, సీహెచ్ లక్ష్మినారాయణ, గోపాల్, కె.శివరావు, జోష్ కుమార్, దిలీప్, కిరణ్, సుదీర్, అమిత్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

టెక్కలి రూరల్: టెక్కలి పరిధిలోని పలు చర్చిల్లో మట్టల ఆదివారం ర్యాలీలు నిర్వహించారు. టెక్కలి సెంటినరీ ఆంధ్ర బాప్టిస్టు చర్చి క్రైస్తవులు ఏసుక్రీస్తును స్తుతిస్తూ అంబేడ్కర్ జంక్షన్ నుంచి ఇందిరాగాంధీ జంక్షన్ వరకు ర్యాలీ చేపట్టారు.

రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళులు



టెక్కలి:అంబేడ్కర్ విగ్రహం వద్ద దీపోత్సవం నిర్వహిస్తున్న బీజేపీ కార్యకర్తలు



కాశీబుగ్గ: అంబేడ్కర్ విగ్రహం వద్ద దీపాలు వెలిగించిన బీజేపీ నాయకులు

టెక్కలి: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి పురస్కరించుకుని ఆదివారం టెక్కలి అంబేడ్కర్ భవనం వద్ద అంబేడ్కర్ విగ్రహానికి బీజేపీ కార్యకర్తలు దీపోత్సవం నిర్వహించారు. అంతకు ముందు స్వచ్ఛభారత్ కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో జె.రామ్‌జీ, బి.నరంద్రచక్రవర్తి, ఎన్.లక్ష్మినారాయణ, డి.రాజ్‌కుమార్, రమేష్, లింగరాజు, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

టెక్కలి: స్థానిక ప్రజా చైతన్య కళా సమితి ఆధ్వర్యంలో ముందస్తు అంబేడ్కర్ జయంతి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో డి.ఎ.స్టాలిన్, దాశరథి, వి.గణపతిరావు, చిలుకు కృష్ణారావు, పి.డిల్లేశ్వరరావు, బి.లోకనాథం, టి.భాస్కరరావు, ఎ.చిట్టిన్న, జి.మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

కాశీబుగ్గ: కాశీబుగ్గ పాత బస్టాండ్ వద్ద అంబేడ్కర్ విగ్రహం వద్ద బీజేపీ నేతలు దీపోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలవలస వైకుంఠరావు, టౌన్ అధ్యక్షులు పొట్నూరు తారకేశ్వరరావు, నాయకులు పైల రాజారత్నం నాయుడు, కంచరాణ బుజ్జి, టౌన్ ప్రధాన కార్యదర్శి హనుమంతు రామారావు, ఉపాధ్యక్షులు బోండా శ్రీనివాసరావు, కోశాధికారి కోమటూరి పాపారావు తదితరులు పాల్గొన్నారు.

మందస: మండలంలోని సొండిపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో సోమవారం అంబేడ్కర్ విగ్రహావిష్కరణ జరుగుతుందని నగిరి లక్ష్మినారాయణ ఒక ప్రకటనలో తెలిపారు.